# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



క్రీడా స్ఫూర్తితో ప్రతిభ చాటాలి : జంగా 2

సంపుటి : 01 | సంచిక : 334 | వరంగల్ | శుక్రవారం, 16 అక్టోబర్ 2026 | పేజీలు : 02



# సర్వోత్తమ రెడ్డి గెలుపే లక్ష్యం

■ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హన్మకొండ: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో కాంగ్రెస్ అభ్యర్థి రాం రెడ్డి సర్వోత్తమ రెడ్డి గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. హన్మకొండలోని మడికొండ సత్యసాయి గార్డెన్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ హాజరును నమోదు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, టీపీసీసీ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# శ్రీలలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండిక అమ్మవారు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు ,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# మిల్లింగ్ వివరాలు ఉండాల్సిందే..

- **పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రైతుల నుంచి వడ్లు కొనే మిల్లు, వడ్ల ను మర ఆడించి బియ్యం ఇచ్చే మిల్లు ఇలా ఏదైనా .. సరే ఆయా మిల్లు ల్లో వడ్ల వివరాలు,రైతుల వివరాలు ఉండాలి అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.గురువారం నాడు ఆయన పాలకుర్తి లో బిన్నీ రైస్ మిల్లు లు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. ట్రేడింగ్, వర్కింగ్ రైస్ మిల్లుల్లో ఎన్ని వడ్లు కొన్నారు, ఎన్ని వడ్లను మర ఆడించారు అనే వివరాలు ఎక్కడా ఉండటం లేదని,మిల్లు నిర్వహణ ను కొందరు తేలిగ్గా తీసుకుంటున్నారని రఘునందన్ ఆక్షేపించారు.మిల్లింగ్ వివరాలు లేక పోతే మిల్లు లో అక్రమాలు జరుగుతున్నాయి అని అనుమానాలు అధికం అవుతాయి అని రఘునందన్ వివరించారు. ఏ రోజు, ఏ గ్రామం నుంచి ఏ రైతు , ఎన్ని వడ్లు తెచ్చారు,ఎన్ని వడ్లు కొన్నారు ఇలా ఈ వివరాలు చిన్న చిన్న "రా" రైస్ మిల్లు ల్లో ఎ 1 రిజిస్టర్ లో పొందుపరచాల్సిన అవసరం తో పాటు నిబంధన నియమం ఉన్నాయని మాచన రఘునందన్ స్పష్టం చేశారు.

## సేవాదళ్ నాయకులకు సన్మానం

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పదవులు చేపట్టిన సేవాదళ్ నాయకులకు పాలకుర్తి క్యాంప్ ఆఫీసులో టి పి సి సి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి , ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సత్కరించారు. జనగాం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కిసాన్ నాయక్, పాలకుర్తి మండల కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులు గాదపాక శ్రీధర్ కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ ల సమక్షంలో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాజరైన ముఖ్య నాయకులు ధరావత్ వాసు, లౌడియ భాస్కర్,బై కానీ ఐలేష్ ఉన్నారు.





## గౌడ కాలనీలో మహా అన్నదానం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పాలకుర్తి పట్టణంలోని గౌడ కాలనీలో గురువారం మహా అన్నదానం నిర్వహించారు. గుగులోతు పద్మ యాకూబ్ దంపతులు (మిర్చి బండి యాకూబ్) ఈ అన్నదానానికి ఆర్థికంగా చేయూతనందించారు. సుమారు రూ.35 వేల ఖర్చుతో వెయ్యి మందికి అన్నదానం అందేలా చర్యలు తీసుకున్నారు. ఇలా ఓ స్థానిక సామాన్య వ్యక్తి అన్నదానంకు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని స్థానికులు కొనియాడారు. వారి కుటుంబం చల్లగా ఉండాలని అమ్మవారికి కోరినట్లు భక్తులు తెలిపారు.

# క్రీడా స్ఫూర్తితో ప్రతిభను చాటుకోవాలి

- **45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖో ఖో ఛాంపియన్‌షిప్**
- **బాల బాలికల ఖో ఖో పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన**
- **జంగా రాఘవరెడ్డి**



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖో ఖో ఛాంపియన్‌షిప్ 2026-2027 బాల బాలికల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ,క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం,పట్టుదల, జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఖో ఖో వంటి స్వదేశీ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాల నుంచి ఈ పోటీల్లో పాల్గొంటున్న బాల బాలికలు క్రీడాస్ఫూర్తితో తమ ప్రతిభను చాటుకోవాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని సూచించారు. క్రీడాకారులకు సరైన శిక్షణ, మెరుగైన సౌకర్యాలు,తగిన ప్రోత్సాహం అందినప్పుడే రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖో ఖో క్రీడ అభివృద్ధికి,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో రాణించి,తమ జిల్లా గౌరవాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులు, కోచ్‌లు,వ్యాయామ ఉపాధ్యాయులు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు.



## పేద మహిళలకు చీరల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** దసరా పండుగ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని స్థానిక బీసీ హాస్టల్ వెనుక నివాసం ఉంటున్న సుమారు 15మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధిలు మాట్లాడుతూ.. పండుగ వేల నిరుపేద మహిళలకు అండగా నిలవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమన్ని చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,ట్రస్ట్ ప్రతినిధి పల్లెపు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.






## బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా ఊర సృజన్ కుమార్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. అదే విధంగా దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఎస్సై చింత రాజు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.

## అమ్మవారి సన్నిధిలో చండీ హోమం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గౌడ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 5వ రోజు ఆదిపరాశక్తి అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన చండీ హోమం నిర్వహించారు. కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341